జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



# భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 23 | మార్చి | 2025 ◆ పేజీలు : 4

## కష్టం విలువ తెలిసిన రైతు బిడ్డ కలెక్టర్ జితిష్ వి పాటిల్

- ఉపాధి హామీ కూలీలతో కలిసి పని చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా చేస్తున్న ఫారం పాండు పనిని పరిశీలించారు. కూలీలతో కలిసి పని చేసినప్పుడే

**పాల్వంచ (రూరల్), మార్చి 22, ప్రజాజ్యోతి:** పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పొందుతున్నపని వాళ్లను శనివారం జిల్లా కలెక్టర్ సందర్శించి వారితో పని చేయడం దాన్నిబట్టి పలువురు కష్టం విలువ తెలిసిన రైతు బిడ్డ కలెక్టర్ జితిష్ వి పాటిల్ అన్నారు. బోరు ఉన్న ప్రతి రైతు ఫారం పాండు (నీటి కుంట) తీసుకోవాలని దీనికి రైతు కు ఎటువంటి ఖర్చు లేకుండా ఉపాధి హామీ కూలీల ద్వారా తీపించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. పాల్వంచ మండలంలోని జగన్నాధపురం

మిగతా 2 లో...



# మండుటెండల్లో... చల్లని నేస్తాలు..!

- భానుడి ప్రతాపం
- జంకుతున్న జనం
- వేసవి తాపం తీర్చే కొబ్బరిబోండాలు -కూలర్లు, ఏసీలకు పెరిగిన గిరాకీ
- జిల్లాలో వెలిసిన జ్యూస్ స్టాల్స్
- మొదలైన చిరు వ్యాపారుల సీజన్ -రోజురోజుకు పెరుగుతున్న గిరాకి

2 లో..

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

అందరూ మండుటెండను చూసి భయపడతారు. అబ్బో ఈ వేసవి ఎలా గడుస్తుందంటూ బెంబేలెత్తిపోతారు. కానీ ఈ ఏడాదికోసారి వచ్చే వేసవి కోసం చిరువ్యాపారులు ఎదురు చూస్తారు. మండే వేసవి వారికి నాలుగు కాసులు అందించే కాలం. వారే వేసవి తాపానికి చల్లని మందులు ఇచ్చే శీతల పానీయాలు, పండ్ల రసాల వ్యాపారులు, రంజన్ ల అమ్మకం దారులు. గత కొన్ని రోజులుగా వేసవి తాపం రోజురోజుకు పెరుగుతుంది. మీరేం భయపడకండి. మేమున్నామంటూ కొబ్బరి బోండాలు, తర్బుజాలు పలకరిస్తున్నాయి. గత కొన్ని రోజుల నుండి ఎండ తీవ్రత పెరిగిన కొద్దీ పండ్ల రసాలు, కొబ్బరి బొండాలు, శీతలపానీయాలు, తర్బుజాలకు గిరాకీ పెరుగుతుంది.



## బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

- వీడియో కాన్ఫరెన్స్ లోఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, మార్చి 22, (ప్రజాజ్యోతి):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వర్తించే సిబ్బందితో ఎస్పీ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి ప్రాంతంలో రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. డయల్ 100 ఫోన్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేసారు. ఉన్నతాధికారుల సూచనలను పాటిస్తూ తమ విధులను క్రమశిక్షణతో నిర్వర్తించాలని తెలిపారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సిఐ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ నాగరాజురెడ్డి పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలకు రండి...

- -మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే తెల్లంకు ఆహ్వాన పత్రాలు



**భద్రాచలం కల్చరర్ , మార్చి 22, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో ఏప్రిల్ 6, 7 తేదీల్లో జరిగే శ్రీరామనవమి, పట్టాభిషేకం వేడుకకు రావాలని భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి

మిగతా 2 లో...



## నీటి సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత.!

- ప్రజలకు అవగాహన కల్పించేలా అధికారులు కృషి చేయాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్

**పాల్వంచ, మార్చి 22, ప్రజాజ్యోతి :** సకల జీవరాశి మనుగడకు మూలాధారమైన నీటిని సంరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. నీటి వినియోగం దారులకు, భూగర్భ జలాల వినియోగం నిర్వహణ పెంపుదల రీఛార్జ్ పద్ధతుల అవగాహన సదస్సు మార్చి 22 ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొన్నారు. కలెక్టరేట్ లో భూగర్భ జలాల సంరక్షణ, వినియోగం, యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ప్రతి రైతు ఫారం పాండు నిర్మించుకోవాలని ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించుకున్నట్లయితే భూగర్భ జలాలు పెరుగుతాయని ఎటువంటి నీటి ఇబ్బందులు లేకుండా ఉంటాయని తెలిపారు,యాసంగి సమయంలో ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు.తర్వాత రైతు వేదిక లో అవగాహన సదస్సు పాల్గొని,సహజ వనరులలో అతి ముఖ్యమైన జీవన కోటికి ప్రాణాధారమై నటువంటి నీటిని పొదుపుగా ఉపయోగించాలని వివిధ వనరులకు ప్రత్యామ్నాయలు ఉన్నాయి అని అన్నారు. కానీ నీటికీ ప్రత్యామ్నాయం లేదని, భూమి మీద లభ్యమయ్యే జల వనరులలో 97% పైగా సముద్ర జలం 2.8% శుద్ధ జలం గా లభిస్తుంది,దీనిలో కూడా 2 .2 % ఉపరితల జలంగాను ం.6 % భూగర్భ జలము గాను లభిస్తుంది,దీనిలో కేవలం ం.25 % మాత్రమే వినియోగంలోకి తీసుకొని రాగలము అని తెలిపారు. త్రాగునీరు, వ్యవసాయం,

మిగతా 2 లో...

## కష్టం విలువ తెలిసిన రైతు బిడ్డ కలెక్టర్ జితిష్ వి పాటిల్



(మొదటి పేజీ తరువాయి...)

వారి కష్టం విలువ తెలుస్తుందని మీతో కలిసి నేను పని చేస్తాను అని కూలీలతో కలిసి పని చేయడం జరిగింది. ఫారం పాండు చుట్టూ మునగ, సొరకాయ పాదులు పెట్టాలని సూచించారు. నీరు అవకాశం ఉన్న రైతులు మునగ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఫారం పండు పనిని నీరు వచ్చి ఆగే అవకాశం ఉన్న మంచి లొకేషన్ లో గుర్తించారని సాంకేతిక సహాయకులు ఉద్యోగి శ్రీను నీ అభినందించారు. అనంతరం ఇళ్లలో తీసుకుంటున్న మ్యాజిక్ సోక్ పిట్ పనులను పరిశీలించి వారితో కలిసి పని చేశారు. మూడు రోజులలో పూర్తిచేసి తనకు ఫోటో పెట్టాలని తెలిపారు. వీటికి ప్రభుత్వం ద్వారా 6800/- రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఇంటిలో దీనిని నిర్మించుకోవాలని తెలిపారు.

## శ్రీరామనవమి వేడుకలకు రండి...

(మొదటి పేజీ తరువాయి...)

వేదపండితులతో హైదరాబాద్ లో అసెంబ్లీ లాబీలో రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులతో పాటు ఫైనాన్స్ స్పెషల్ సీఎస్ రామకృష్ణరావులకు ఆహ్వానపత్రాలు అందజేశారు. అనంతరం శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత.!

(మొదటి పేజీ తరువాయి...)

పరిశ్రమ,స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తి, ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలకు అవసరం అని తెలిపారు. ఇంటి ప్రాంగణంలో ఉద్యానవనాలలో, రోడ్డుకు పక్కన మ్యాజిక్ సోక్ పిట్ నిర్మించు కోవాలని, రైతులు ఫార్మ్ పాండ్ లను ఉచితంగా ఉపాధి హామీ నుంచి నిర్మించుకోవాలని,మునగ సాగుకు ముందుకు రావాలని అన్నారు. విరివిగా చెట్లని పెంచాలని దీనివల్ల పర్యావరణం రక్షించడమే కాక నేల పోరడు ఎక్కువ నీటిని పీల్చుకోనేలా వరద ప్రవాహాన్ని వేగాన్ని నిరోధించేలా తోడ్పడతాయని తెలిపారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు & పిడి, డి రా డి ఏ మాట్లాడుతూ పంచ భూతాలలో నీరు ఒకటి గ ఉందని తెలిపారు, నీటి ప్రాముఖ్యత గురించి క్షున్నంగా వివరించారు. భవిష్యత్తు తరాలకు నీటిని అందించాలని, నీటి వినియోగంపై పొదుపుపై అవగాహన కలిగి ఉండాలని రీఛార్జ్ గుంటలు సేద్యపు గుంటలు కందకాల నిర్మించుకోవాలని అలాగే ఇంటి పైకప్పు రోడ్డుపై పడిన వర్షపు నీటిని రీఛార్జ్ గుంటల ద్వారా కందగాలకు మళ్లించాలని కోరారు. ఉపాధి హామీ నుంచి అందించే వాటి ఫార్మ్ పాండ్ ఉచితంగా తవ్వుకోవచ్చని మునగ సాగు పై అవగాహన కల్పించారు. మండలంలో తక్కువ నీటిని ఉపయోగించి మునగ సాగు చేస్తున్న నూనవత్ సూర్య ని, ఫార్మ్ పాండ్ నిర్మించు కోవడానికి వచ్చిన కోక్య నీ, వివిధ మండలాల్లో ఐటీసీ లిమిటెడ్ చెప్పుతు ఉన్న ఫార్మ్ పాండ్ లను,నీటి సంరకిష్తున్న గానూ చీఫ్ మేనేజర్ చెనగల్ రావు,సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులుచే భూగర్భ జల శాఖ వారు జల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జల అధికారి రమేష్‌గారు మాట్లాడుతూ వాతావరణ మార్పులు, భూతాపం వల్ల వర్షపాతం ఎక్కువ తీవ్రత తో కురిసి ప్రవాహ రూపం లో పోతుంది అని,ఆ నీటి నీ సంరక్షణ నిర్మాణాలను చెప్పటి అడ్డుకోవడ వలన భూగర్భ జలాలను పెంపొందించు కోవచ్చని చెప్పారు. మనకి ఆరుతడి పంటలు వేసుకోవాల్ని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబూరావు , జిల్లా పంచాయతీ అధికారి చంద్ర మౌళి, ఈఈ రా వర్క్స్ తిరుమలేశు, మండల తహసిల్దార్ వివేక్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ భాస్కర రెడ్డి,ఎయిడ్ (ఎన్ జి వో) హరిప్రసాద్,ఏపియో రంగా,భూగర్భ జలశాఖ అధికారులు రాజ్ కుమార్, తిరుపతి, రైతులు మహిళలు పాల్గొన్నారు .

# మండుటెండల్లో చల్లని నేస్తాలు!

**ఇల్లందు, మార్చి 22, ప్రజాజ్యోతి:** అందరూ మండుటెండను చూసి భయపడతారు. అబ్బో ఈ వేసవి ఎలా గడుస్తుందంటూ బెంబేలెత్తిపోతారు. కానీ ఈ ఏడాదికోసారి వచ్చే వేసవి కోసం చిరువ్యాపారులు ఎదురు చూస్తారు. మండే వేసవి వారికి నాలుగు కాసులు అందించే కాలం. వారే వేసవి తాపానికి చల్లని మందులు ఇచ్చే శీతల పానీయాలు, పండ్ల రసాల వ్యాపారులు, రంజన్ ల అమ్మకందారులు. గత కొన్ని రోజులుగా వేసవి తాపం రోజురోజుకు పెరుగుతుంది. మీరేం భయపడకండి. మేమున్నామంటూ కొబ్బరి బోండాలు, తర్భుజాలు పలకరిస్తున్నాయి. గత కొన్ని రోజుల నుండి ఎండ తీవ్రత పెరిగిన కొద్దీ పండ్ల రసాలు, కొబ్బరి బొండాలు, శీతలపానీయాలు, తర్భుజాలకు గిరాకీ పెరుగుతుంది. జిల్లాలోని అన్ని పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో జ్యూస్ స్టాళ్ళ దుకాణాలు వెలిశాయి. ప్రతి ఏడాది మాదిరిగానే బెంగుళూరు రాజమండ్రి ల నుంచి కొబ్బరిబొండాలు, కాగజ్ నగర్, హైదరాబాద్ ప్రాంతాల నుండి తర్భుజాలు అమ్మడానికి వస్తుంటాయి. ఎండ తీవ్రతను తట్టుకునేందుకు పండ్ల రసాలు, తర్భుజాలు, కొబ్బరి



బొండాలతో సేద తీరుతున్నారు. ప్రజలు చల్లదనాన్నిచ్చే వాటర్ మిలన్ ల కొనుగోళ్లపై ఆసక్తి కనబరుస్తున్నారు. ఏంటి ఫ్రిజ్ గా పేరొందిన ఆదిలాబాద్ రంజన్ ల వ్యాపారం జోరందుకుంది. వ్యాపారం మార్చిలోనే ఊపందుకోవడంతో పండ్ల రసాలు, తర్భుజాలు, కొబ్బరి బొండాల వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన కూడళ్లలో వెలసిన జ్యూస్ స్టాల్ లలో ఆపిల్, పైనాపిల్, గ్రేప్స్, సపోట, బనాన, క్యారెట్, వాటర్ మిలన్, స్ట్రాబెరీ తదితర పండ్ల రసాలు లభ్యమవుతున్నాయి.

### ఉదయం నుంచే భానుడి భగభగ

ఉదయం నుంచే భానుడి భగభగ మండుతూ తన ప్రతాపం చూపుతున్నాడు. సాధారణంగా ఏప్రిల్ లో కనిపించే శీతల పానీయాల దుకాణాలు మార్చిలోనే కోకొల్లలుగా వెలిశాయి. ఎండ వేడి నుండి తట్టుకునేందుకు ప్రజలు ఏసీలు, కూలర్ల కొనుగోళ్లపై ఆసక్తి కనబరుస్తున్నారు. ఫలానా దుకాణం అని లేకుండా అడుగడుగునా కూలర్లు విక్రయిస్తున్నారు.

### పెరిగిన ఏసి, కూలర్ల గిరాకీ

ఎలక్ట్రానిక్ దుకాణాల్లో ఏసీల గిరాకీ బాగానే పెరిగింది. నిన్న మొన్నటి వరకూ ఏసీలపై రాయితీలు ఇచ్చిన కంపెనీలు ప్రజల అవసరాలను గమనించి ధరలు పెరగడమే కాకుండా క్యాష్ ఆన్ డెలివరీ అంటున్నారు. లేనియెడల ఫైనాన్స్ లపై కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. ఎండ నుండి తట్టుకునేందుకు ప్రజల జీవన శైలిలో కూడా మార్పు వచ్చింది. వర్షాకాలంలో కనిపించే గొడుగులు పగటిపూట ప్రజల చేతుల్లో దర్శనమిచ్చే పరిస్థితి నెలకొంది. బ్రాండెడ్ కూలర్ల ధరలు చుక్కలనంటడంతో నాగ్ పూర్ కూలర్లపై ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. మధ్య తరగతి ప్రజలు ఫ్రిజ్ ల కొనుగోళ్లపై ఆసక్తి చూపుతున్నారు.

### వాటర్ మిలాన్ ల అమ్మకాల జోరు

చల్లదనాన్ని ఇచ్చే వాటర్ మిలాన్ ల అమ్మకాలు జోరందుకున్నాయి. ప్రధాన కూడళ్ల వద్ద వెలసిన శీతల పానీయాల దుకాణాలు కళకళలాడుతున్నాయి. ఎండ వేడి నుండి తట్టుకునేందుకు ప్రజలు కొబ్బరి బోండాలను సేవించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఏది ఏమైనా ఎండవేడిమి ఇప్పుడే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెల సంగతి ఎలా ఉంటుందోనని ప్రజలు జంకుతున్నారు.

# 23వ భగత్ సింగ్ ,రాజగురు, సుఖదేవ్ వర్ధంతిని జయప్రదం చేయండి

- -పి డి యస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ
- పి డి యస్ యు నూతన డివిజన్ కమిటీ ఎంపిక

**భద్రాచలం టౌన్, మార్చి 22, ప్రజాజ్యోతి :** భారత ఉపఖండాన్ని ప్రభావితం చేస్తూ ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజగురు, సుఖ దేవ్ లు స్ఫూర్తితో ఉద్యమించాలని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణం సాయి డిగ్రీ కళాశాలలో శనివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ జీవిత పాత్యాంశాన్ని మరణ సందేశాన్ని విద్యార్థుల్లోకి తీసుకొని వెళ్లేందుకు పి డి యస్ యూ ఆధ్వర్యంలో బునిగల శివప్రసాద్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంపాటి పృథ్వీ మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటు న్న సమస్యలను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మెదడు ను దేశం కోల్పోయిందని భగత్ సింగ్ 94వవర్ధంతి లో ఆయన అన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి,మత



తత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుందని అన్నారు. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. సెమినార్ అనంతరం భద్రాచలం డివిజన్ నూతన కమిటీని 15 మందితో ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీతో పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ ప్రమాణస్వీకారం చేయించారు.భద్రాచలం నూతన డివిజన్ కమిటీ ఎన్నికగా, భద్రాచలం డివిజన్ కార్యదర్శిగా మునిగేలా శివ ప్రశాంత్,డివిజన్ అధ్యక్షుడుగా గండుగుల రామ్ చరణ్, సహాయ కార్యదర్శి యం.భూమిక, డివిజన్ సహాయ కార్యదర్శిగా కే.అక్షయ్ కుమార్, డివిజన్ కోశాధికారి పండు, కార్యవర్గ సభ్యులుగా డి.సరయు,యస్ కే నాజీనా, మౌనిక, యస్ కే రజిన,నవీన్,సంజు, హేమంత్ ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు .



# ఘనంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94 వ వర్ధంతి

- భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు పోరాటాల్లోకి రావాలి
- భారత దేశం గొప్ప మేధావిని కోల్పోయింది యస్ ఎఫ్ ఐ





**భద్రాచలం టౌన్, మర్చి 22, ప్రజాజ్యోతి :** భారత స్వాతంత్ర సమర యోధుల్లోనూ విప్లవ సోషలిస్టులోనూ అగ్రశ్రేణికి చెందిన వారిలో భగత్ సింగ్ ఒకరు. భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మేధావులను దేశం కోల్పోయిందని మాజీ డివైఎఫ్ఐ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందారు శరత్ బాబు, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు, సంద్ర భూపేందర్ అన్నారు. అనంతరం భద్రాచలం పట్టణంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో బాగంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ అధ్యక్షతన సెమినార్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు , బందారు శరత్ బాబు ఎస్ఎఫ్ఐ రాష్ట్రకమిటీ సభ్యులు, సంద్ర భూపేందర్ హాజరై తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం విద్యార్థులు ఉద్దేశించి బందారు శరత్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించవలసిన ప్రభుత్వాలు వాటి బాధ్యతనుండి తప్పుకొని మోసం చేస్తున్నాయని అన్నారు. 2014లో మోడీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ గాలిలో కలిసిపోయిందని కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారనివారు అన్నారు. విద్యార్థి సమస్యల కోసం ఎస్ఎఫ్ఐ అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందని, భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు మరింత పోరాటాలు చేయాలని భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖదేవు లాంటి విప్లవ వీరుల త్యాగాలను గుర్తుపెట్టుకొని ముందుకు సాగాలని వారు కోరారు. సంద్ర భూపేందర్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి, మత తత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత దేశ ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు, సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత దేశంలోని విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థులు యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి లోకం యువకులు భగత్ సింగ్ రాజగురు, సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతికి విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాము ప్రేమ్, సందీప్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి మహోత్సవానికి రోటరీ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు




**భద్రాచలం టౌన్, మర్చి 22, ప్రజాజ్యోతి :** ఏప్రిల్ 6న జరిగే శ్రీరామనవమి మహోత్సవానికి హాజరయ్యే భక్తుల కోసం రోటరీ క్లబ్ తరపున మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తున్నట్లు భద్రాచలం రోటరీ క్లబ్ నిర్వాహకులు తెలియజేశారు. భద్రాచలంలో శనివారం ఆర్డీవో అధ్యక్షతన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు ప్రభాకర గుప్త, కమింగ్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్, ప్రస్తుత క్లబ్ కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొని శ్రీరామనవమికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తమ రోటరీ సంస్థ తరపున 12000 చల్లని మజ్జిగ ప్యాకెట్లు అందజేసి తామ వంతు సేవ చేస్తామని ఆర్డీఓకు తెలిపారు. రోటరీ క్లబ్ తరపున గత 15 సంవత్సరాల నుండి శ్రీరామనవమికి మజ్జిగ ప్యాకెట్లు, ముక్కోటికి మిర్యాల పాలు పంపిణీ చేస్తున్నామని ఆర్డీఓ కి తెలియపరిచారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి త్రిముఖ పోటీ







**ఇల్లందు, మార్చి 22, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు ఇల్లందు కోర్టులో 2025-26 సంవత్సరానికి గాను న్యాయవాదుల ఎన్నికలకు ఈ నెల 17నుంచి నామినేషన్లు ప్రక్రియ ప్రారంభమైంది. కాగా శనివారం నామినేషన్ల ఉపసంహరణలో భాగంగా అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న పసుపులేటి యాకయ్య నామినేషన్ ను ఉపసంహరించుకున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి త్రిముఖ పోటీ నెలకొంది. అధ్యక్ష పదవికి భూక్యా రవికుమార్ నాయక్, కాంపల్లి ఉమామహేశ్వరరావు, కలవల సుధాకర్ లు పోటీలో ఉన్నారు. ప్రధాన కార్యదర్శికి కీర్తి కార్తిక్, సువర్ణపాక సత్యనారాయణ దొర, కోశాధికారికి పోటీకి మూడు వినోద్, సపవత్ బన్సీలాల్ నామినేషన్లు పోటీలో ఉన్నారు. ఈ నెల 27న జరగనున్న ఇల్లందు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో తేలనుంది. ఉపాధ్యక్షుడిగా ఎస్. కె. యండి. ఖాసిమ్, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్. నవీన్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మొత్తం 50 మంది లాయర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనున్నారు. ఎన్నికల అధికారులుగా సీనియర్ న్యాయవాదులు ఎన్. చెన్నకేశవరావు, దంతాల ఆనంద్ లు వ్యవహరిస్తున్నారు.

# సంక్షేమ పథకాలు గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలి

- ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, మార్చి 22, ప్రజాజ్యోతి :** ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలను గిరిజన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవడంతో పాటు స్వశక్తితో కుటీర పరిశ్రమ నెలకొల్పి కుటుంబాలను పోషించుకోవడమే కాకుండా పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషకరమని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శనివారం భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో శ్రీ జయదుర్గ సహిత పంచముఖ శ్రీ విశ్వేశ్వరస్వామి ఆలయం ఎదురుగా నెలకొల్పిన శ్రీ దుర్గాభవానీ సెంట్రింగ్ యూనిట్ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గిరిజన యువతకు రూ.15లక్షల సబ్సిడీతో రూ.25లక్షల ఖర్చుతో నిర్మాణం చేపట్టిన సెంట్రింగ్ బ్రిక్స్ యూనిట్లు అందరూ కలిసికట్టుగా ఉండి చిన్నతరహా పరిశ్రమలా నెలకొల్పి జీవనోపాధి పొందడమే కాకుండా మరో పదిమందికి ఉపాధి కల్పించడం అభినందనీయమన్నారు. యూనిట్ కాస్ట్, ఇటుక తయారీ, మార్కెటింగ్ సౌకర్యంపై యూనిట్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. నిరుద్యోగ యువత ఇలా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా స్వశక్తితో ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం సిమెంట్ ఇటుకల తయారీని పరిశీలించి ఇటుకల రవాణా వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్రాజ్, ఏటీడీవో అశోక్ కుమార్ , జేడీఎం హరికృష్ణ, యూనిట్ సభ్యులు రాజు, వెంకటమ్మ, మహేశ్వరి, వెంకటమ్మ, నాగరాజు, అశోక్ లు పాల్గొన్నారు.

# భారీ గంజాయి లభ్యం

- విలేకరుల సమావేశంలో డిఎస్పి సతీష్ కుమార్ వెల్లడి



**బూర్గంపహాడ్ మార్చ్ 21, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల శివారులో గల సమ్మక్క, సారక్క గద్దెల వద్ద స్థానిక ఎస్సె రాజేష్ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో బలేనో (టిఎస్08జెక్యు2960) నంబర్ గల కారులో నిషేధిత గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించి స్టేషన్ కు తరలించారు. అనంతరం డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వాంకుడోత్ సాయి, పెదముత్యం వంశీ అను ఇద్దరు పట్టుబడగా పంచుల సమక్షంలో విచారించగా కారులో గతంలో గంజాయి కేసుల్లో పలుమార్లు పట్టుబడిన ఎస్.కె అన్వర్, రమేష్, కత్వాల సురేష్, జగదీష్, వాంకుడోత్ సాయికుమార్ బాబాయి అయిన వాంకుడోత్ సురేష్ తో కలిసి పథకం ప్రకారం భద్రాచలంలోని కార్ ను అద్దెకు తీసుకొని ఏఎస్ఆర్ జిల్లా కూనవరం మండలం పోలిపాక నుండి పెదముత్యం వంశి, స్వరూప్ కలిసి పడవ నడిపే ఎల్లాజీతో ఒప్పందం కుదుర్చుకొని కలిమెల కు చెందిన భీమ వద్ద 55 ప్యాకెట్లు (121.140 కేజీ)ల గంజాయిని కొనుగోలు చేసి పడవ నడిపే ఎల్లాజీ సహాయంతో గోదావరి దాటి సాయికుమార్,వంశీ అను ఇద్దరు వింజరం నుండి కారులో ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద ఇచ్చు ఒప్పందం ప్రకారం బూర్గంపహాడ్ మీదుగా వెళుతుండగా పట్టుబడినట్లు వివరాలు వెల్లడి చేశారు. పట్టుబడిన గంజాయి యొక్క విలువ సుమారు 60 లక్షలు ఉంటుందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి






**ఇల్లందు, మార్చి 22, ప్రజాజ్యోతి :** మండలంలోని జెండాల వాగు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గార్ల మండలం చిన్నకృష్ణాపురం, దేశ్యాతండాకు చెందిన వాంగుడోత్ కిషన్, తన భార్యతో కలిసి తన కుమారుడి వద్దకు ద్విచక్ర వాహనంపై వస్తున్నారన్నారు. జెండాల వాగు వద్ద తన ద్విచక్ర వాహనాన్ని రోడ్డు ప్రక్కన నిలిపి, వాంగుడోత్ కిషన్ రోడ్డుమీదకు రావడంతో అటువైపుగా వస్తున్న బొలెరో ట్రాలీ ఒక్కసారిగా ఆయనను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో ట్రాలీ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధి హామీ పథకం పని కోరు వారందరూ పనులకు హాజరు కావాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 22, ప్రజా జ్యోతి :** జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథ కం కింద చేపడుతున్న పనులకు పని కోరే ప్రతి ఒక్కరు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రా మీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్న పనులన్నిటిని త్వరితగతిన పూర్తి చేయడానికి గాను, పని కోసం చూసే ప్రతి కూలి హాజరుకావాలని కలెక్టర్ కోరారు. ఉపాధి హామీ పథకం పనికోరు వారందరూ ఈనెల 23 నుండి 29– వరకు వారం రోజులు వేగవంతంగా పనులు పూర్తి చేసేందుకు , ఆర్థిక సంవత్సరం ముగింపు ఉన్నందున పనులు పూర్తి చేసేందుకు పెద్ద ఎత్తున కూలీలు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఈ అవ కాశాన్ని అందరూ సద్వినియోగ పరచుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయా లని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించి ప్రతి వ్యవసాయ భూమిలో ఫామ్ పౌండ్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. బోర్ ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతు వ్యవసాయ భూమిలో తప్పనిసరిగా నీటి గుంటల నిర్మాణం చేపట్టాల్సిందే అని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన సొసైటీ చైర్మన్ లక్కినేని



**టేకులపల్లి, మార్చి 22, ప్రజాజ్యోతి :** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను హైదరాబాద్లో తన స్వగృహంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, భూక్య రాజు శనివారం పుష్ప గుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం లక్కినేని సురేందర్ రావు, భూక్య రాజు మాట్లాడుతూ అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించినప్పుడు నాయకులు కార్యకర్తలకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని తెలియజేయడానికి ఖమ్మం సబ్ జైల్లో ఉన్న నన్ను, భూక్య రాజును పరామర్శించడానికి వచ్చినందుకు కృతజ్ఞత భావంతో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్, మాజీ సర్పంచ్ మాలోత్ ఫుల్ సింగ్ నాయక్, ఉద్యమ నాయకుడు కుమ్మరి కిరణ్ కుమార్, ప్రచార కార్యదర్శి ఇస్లావత్ బాలు నాయక్, సురేష్, రవి శంకరాచారి పరిధిలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

**భద్రాచలం కల్చరర్, మార్చి 22 ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు – ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.



# సామాన్య ప్రజలకు ఇసుక అందుబాటులోకి తేవాలి

- చెంతనే గోదారి ఉన్నా ప్రజలకు ఇసుక కష్టాలు తప్పడంలేదు
- జిల్లాలో అక్రమ ఇసుక వ్యాపారం అరికట్టాలి
- బీఆర్ఎస్ నేతల నిరసన...అంబేద్కర్ కు వినతి



**భద్రాచలం, మార్చి 22, ప్రజాజ్యోతి :** సామాన్య ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తేవాలని, చెంతనే గోదావరి ఉన్నా ప్రజలకు ఇసుక కష్టాలు తప్పడం లేదని బీఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యం లో స్థానిక అవసరాలకు అనుగుణంగా పేదలకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని జిల్లాలో అక్రమ ఇసుక వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వం కఠినంగా ఉందని చెబుతూ నే అక్రమార్కులకు అండగా ఉంటుం దని, జిల్లాలో అక్రమంగా వాగులు గోదావరి నుంచి ఇసుకను సరఫరా చేసుకుంటూ పేదలకు ఇవ్వకుండా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై సామాన్య, మధ్యతరగతి ప్రజలు పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని, కనీసం ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్లు, భవనాలకు కూడా ఇసుక అందించని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రత్యేక జీవో తీసుకువచ్చి భద్రాచలం పట్టణంతో పాటు గ్రామాల్లో స్థానిక అవసరాలకు, పనులకు ఇసుకను ఉచితంగా ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్, కోకన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయప్రేమ్ కుమార్, అంబటికర్ర కృష్ణ, అయినాల రామకృష్ణ, తాండ్ర ప్రసాద్, దానియేలు ప్రదీప్, కొల్లిపాక శివ, రావూరి రవి కిరణ్, ఇమంది నాగేశ్వరరావు, ప్రియాంక, రాహుల్, కుందూరు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా నూతన అధ్యక్షులుని కలిసిన హత్తిరామ్ నాయక్



**టేకులపల్లి, మార్చి 22, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన బైరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.హతిరాం నాయక్ శనివారం మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పకుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండే ఏబీవీ పీలో పని చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులుగా చేసిన పనితనాన్ని గుర్తించి మరలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా నియమించడం హర్షణీయమైనదని వారు తెలిపారు. బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం అవుతుందని వారు అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో వారి నేతృతంలో 50% కంటే ఎక్కువ స్థానాలను గెలుచుకుంటామని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధరావత్ బాలాజీ నాయక్, జరుపుల రామచంద్రనాయక్, టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి బాధావత్ సురేష్‌నాయక్, ఈ. శంభు నవీన్ , నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థలు సహకరించాలి

- ఆర్డీవో దామోదర్ రావు



**భద్రాచలం, మార్చి 22, ప్రజాజ్యోతి :** భద్రాచలం పుణ్యక్షేత్రంలో ఏప్రిల్ 6, 7 తేదీల్లో జరిగే శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం మహోత్సవాలకు భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉండటంతో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు – అధికారులతో సహకరించాలని భద్రాచలం ఆర్డీవో దామోదరరావు అన్నారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో తన చాంబర్లో భద్రాచలం స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, అధికారులతో సమావేశమయ్యారు. భక్తులకు కల్పించాల్సిన అ వసతి సౌకర్యాలపై మాట్లాడారు. ప్రస్తుతం ఎండలు ముదురుతున్నందున స్వామి వారి కల్యాణం తిలకించేందుకు వచ్చే భక్తులకు ఆర్డబ్ల్యుఎస్, మిషన్ భగీరథ అధికారులు స్వచ్ఛమైన నీటిని, మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయడం జరుగుతుందని, సంస్థల నిర్వాహకులు అధికారులకు సహకరించి మీ మీ సంస్థల ద్వారా వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు భక్తులకు అందేలా చూడాలని కోరారు. వాలంటర్లను స్వచ్ఛంద సంస్థలు నియమించి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లు భక్తులకు సెక్టార్లలో అందించేందుకు వెళ్లే వాలంటీర్లకు ప్రత్యేక గుర్తింపు కార్డులు అందిస్తామని, అందుకు అనుగుణంగా ప్రతిఒక్కరూ భక్తులకు ఇంటి మనుషుల లెక్కన భావించి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు శ్రీనివాస్, విజయలక్ష్మి, దామోదరరావు, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ అవగాహనపై జిల్లా వర్క్ షాప్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మార్చి 22, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని హోటల్ వజ్రాలు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ గొడుగు శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ హాజరైనారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒకే దేశం– ఒకే ఎన్నిక అనే విషయం పై జిల్లా కర్యశాలలో కార్యకర్తలకు అవగాహన కల్పించడం జరిగిందిజాతీయ పార్టీ నిర్ణయం మేరకుఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఒక్కరోజు ఈ సందర్భంగా అన్నారు, దేశంలో అన్ని ఎలక్షన్లలో ఒకేసారి జరగడం వల్ల ఆర్థికంగా వ్యాయం తగ్గటం పాటు సమయం కూడా కలిసి వస్తుందని అభివృద్ధి కార్యక్రమాలకు కూడా తొందరగా పూర్త అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు కె.వి రంగా కిరణ్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు కుంజాధర్మ,, పైడిపాటి రవీందర్, గగులోత్ బాలు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీను, కో – కన్వీనర్ బండారి చందు పాల్వంచ పట్టణ అధ్యక్షుడు రాపాక రమేష్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.